

# ప్రజాజ్యోతి

## భద్రాద్రి కొత్తగూడెం

శనివారం | 22 | జూన్ | 2024 | పేజీలు : 6


## ప్రతి ఒక్కరూ తమ దైనందిన జీవితంలో యోగాను అలవరుచుకోవాలి : అడిషనల్ ఎస్పీ టి.సాయి మనోహర్

*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 21, ప్రజాజ్యోతి*

అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం హేమచంద్రాపురంలో జిల్లా పోలీస్ హెడ్క్వార్టర్స్ లో జిల్లా అర్మడ్ రిజర్వ్ పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి యోగా శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పి ఆపరేషన్స్ టి.సాయి మనోహర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ గారు మాట్లాడుతూ నిత్యం శాంతి భద్రతల పరిరక్షణ కొరకు బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలందిస్తున్న పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరూ యోగాను అలవాటుగా చేసుకోవాలని సూచించారు. యోగా సాధన ద్వారా ఒత్తిడిని దూరం చేసి మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉంటూ ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలియజేశారు. ప్రపంచానికి భారతదేశం అందించిన గొప్ప వరం ఈ యోగా అని తెలిపారు. రాబోయే రోజుల్లో యోగాని ఒక క్రీడ వలే ఒలంపిక్స్ లో ప్రవేశపెట్టడానికి కూడా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ప్రతి రోజూ ఏదో ఒక సమయంలో 15 నిమిషాల పాటు యోగా సాధన చేయడం ద్వారా సత్ఫలితాలను పొందవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్బి ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎంటిఓ సుధాకర్, ఆర్ఐ ఆపరేషన్స్ రవి, అడ్మిన్ ఆర్ఐ లాల్ బాబు, వెల్ఫేర్ ఆర్ఐ కృష్ణారావు, ఆర్ఐ ట్రైనింగ్స్ నాగేశ్వర రావు మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.




## జీఎం ఆదేశాలు...

# బేఖాతర్..?

2 లో

■ ఇల్లందు, ప్రజాజ్యోతి

ఈనెల 12న రాత్రి అంబులెన్స్ రుద్రంపూర్ ఎందుకు వెళ్లిందో...?

టేకులపల్లి డిసెన్సరీలో 1 గంటకు రావడంపై అనుమానం..?

ఇల్లందులో అంబులెన్సులు దుర్వినియోగం

వ్యక్తిగత పనులకు అంబులెన్సులే..!

సి అండ్ యండి కృషి విఫలమేనా...?

ఉన్నతాధికారులకు తెలిసిన చర్యలెక్కడా..!

విజిలెన్స్ అధికారుల విచారణలో నిజాలు బహిర్గతం..?

సి అండ్ యండి గారూ జర ఇల్లందుపై దృష్టి సారించరూ..!

సింగరేణి సంస్థను మరింత అభివృద్ధి పథంలో నడిపించేందుకు సంస్థ సీ అండ్ యండి నిరంతరం కృషి చేస్తూ అధికారులను సమన్వయం చేస్తున్న కానీ కొందరు అధికారులు తీరు పట్ల ఆ కృషి విఫలమయ్యే పరిస్థితి లేకపోలేదు. అంతేకాకుండా సంస్థ సీ అండ్ యండి బలరాం సంస్థలు ఎలాంటి అధికార దుర్వినియోగం, విధుల పట్ల నిర్లక్ష్యం వహించిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని పదేపదే హెచ్చరికలు జారీ చేస్తున్నా కానీ కొందరు అధికారులు వ్యవహారచార్యులు ఎలాంటి మార్పు రావడం లేదనేది వాస్తవం. సి అండ్ యండి ఆదేశాలను బుట్ట దాఖలు చేస్తూ ఇల్లందు ఏరియాలోని ఓ విభాగానికి చెందిన వైద్యుడు తన ఇష్టానుసారంగా సంస్థ నిబంధనలను అధిక్రమిస్తూ వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి.

## రెస్టారెంట్స్, హోటల్స్‌పై

# సివిల్ సప్లై దాడులు



ప్రజాజ్యోతి ఎఫెక్ట్...


ప్రజాజ్యోతి

అధికారులు రారూ...

తనిఖీలు చేయరూ..!?

ప్రజాజ్యోతి

ఇల్లందుపై అధికారులకు...

కనికరమెందుకో..?

- 9 సిలిండర్లు స్వాధీనం
- కేసు నమోదు

*ఇల్లందు, జూన్ 21, ప్రజాజ్యోతి:*

ఇల్లందులోని రెస్టారెంట్స్, హోటల్స్‌లలో కమర్షియల్ సిలిండర్లకు బదులు డోమెస్టిక్ సిలిండర్లు వినియోగిస్తున్నారని "ప్రజాజ్యోతి" దినపత్రికలో వరుస కథనాలు ప్రచురించడం జరిగింది. దీంతో శుక్రవారం పౌర సరఫరాల శాఖ డిప్యూటీ తహసీల్దార్ మహేష్ దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో రెస్టారెంట్స్, హోటల్స్‌లలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఉపయోగి స్తున్న 9 సిలిండర్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్టు సివిల్ సప్లై డిటి మహేష్ తెలిపారు. ఎవరైనా ప్రభుత్వ నిబంధకు విరుద్ధంగా డోమెస్టిక్ సిలిండర్లను వినియోగిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## సీతారామ చంద్రస్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్న వికారాబాద్ జిల్లా కలెక్టర్



2లో

## అమ్మ ఆదర్శ పాఠశాల పథకం అమలుపై కలెక్టర్ సమీక్ష

*భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, జూన్ 21, ప్రజాజ్యోతి:*

జిల్లాలోని అమ్మ ఆదర్శ పాఠశాలల్లో మరమ్మతు పనులు పూర్తి చేయాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. అమ్మ ఆదర్శ పాఠశాలలో , పనులు చేయించే విధానంపై శుక్రవారం నాడు ఐ డి ఓ సి కార్యాలయం సమావేశమందిరం లో డి ఆర్ డి ఓ విద్యచందన తో కలిసి నీటిపారుదల, పంచాయతీరాజ్, అర్అండ్‌బీ, మున్సిపల్, పీఎస్ఈడబ్ల్యూఐడీసీ, ఈఈలతో వీడియోకాన్ఫిరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 697 పాఠశాలల్లో పనులు చేసే విధానంపై ఇంజనీర్లకు పలు సూచనలు చేశారు. పాఠశాలలో తాగునీరు, మిషన్ భగీరథ నీటిని అందించకుండా పాఠశాల ఆవరణలో గాని, తరగతిలో గాని స్టీల్ ట్యాంక్ ఏర్పాటుచేసి దానికి సెడ్మెంట్ ఫిల్టర్ బిగించవలసిందిగా ఆదేశించారు. దీనివల్ల విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛమైన నీరు అంది వర్షాకాలంలో వచ్చే ఎటువంటి వ్యాధులనైనా నివారించవచ్చని తెలిపారు. పిల్లలు భోజన సమయంలో చేతులు కడుక్కోవడానికి, భోజన అనంతరం ప్లేట్స్ కడగడానికి స్టీల్ వాష్




బేసిన్ ఏర్పాటు చేయాలని, వాడిన నీరు ఇంక దానికి ఇంకుడు గుంత ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎలక్ట్రికల్ పనులకు సంబంధించి వైరింగ్, ట్యూబ్ లైట్లు, ఫ్యాన్లు బిగించవలసిందిగా, వైరింగ్ మొత్తము కన్సిల్డ్ పద్ధతిలో చేయించవలసిందిగా కోరారు. టాయిలెట్లు

మిగతా 2 లో..

# అమ్మ ఆదర్శ పాఠశాల పథకం అమలుపై కలెక్టర్ సమీక్ష

(మొదటి పేజీ తరువాయి)

విషయం గదిలోపల టైల్స్ వాడరాదని కాంక్రీట్ ఫ్లోరింగ్ చేయించి రెడ్ క్సైడ్ తో పెయింట్ వేయాలని దీనివల్ల ఖర్చు తక్కువ అవుతుందని పిల్లలు జారిపడే అవకాశం కూడా ఉండదని తెలిపారు . ఒకవేళ టాయిలెట్ పైకప్పు కారుతూ ఉంటే దానిని తొలగించి జి ఐ షీట్ బిగించవలసిందిగా జిఐ షీట్ పైన కెమికల్ ట్రీట్మెంట్ తో వర్షపు నీరు కాకుండా నివారించవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి పాఠశాలలో మునగ,చింత,కరివేపాకు, ఉసిరి,వెలక్కాయ వంటి ఎత్తైన చెట్లు నాటాలన్నారు. పిల్లల ఆహ్లాదం కొరకు మల్లె,మందార, కనకాంబరం నందివర్ధనం, గులాబీ మొక్కలను పెంచాలన్నారు. ఆరోగ్య రీత్యా తులసి, ఇన్సులిన్ ప్లాంట్, రణపాల, నేల ఉసిరి, తిప్పతీగ మొక్కలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ మొక్కల ఏర్పాటులో పాఠశాల ఉపాధ్యాయులు అందరూ పాల్గొనాలని దానివల్ల విద్యార్థులకు ఒక మంచి సందేశం అందుతుందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాస్, ఆర్ అండ్ బి ఈ ఈ వెంకటేశ్వర్లు, విద్య శాఖ అధికారి వెంకటేశ్వరచారి, ఆర్ అండ్ బి డి ఈ నాగేశ్వరరావు, మున్సిపల్ డి ఈ రవికుమార్, ట్రైబల్ వెల్ఫేర్ డి ఈ, మెప్మా పి డి రాజేష్, డి పి ఎం సిర్ప్ నాగజ్యోతి, రంగారావు, అన్ని మండలాల ఎంపీడీఓ లు, ఎం ఈ ఓ లు,డీఈలు, ఏ ఈ లు, ఏ పి ఎం లు, తదితరులు పాల్గొన్నారు.

# జీఎం ఆదేశాలు భేఖాతర్..?

**ఇల్లందు, జూన్ 21, ప్రజాజ్యోతి:** ఈ క్రమంలో ఈనెల 12న టేకులపల్లి సింగరేణి డిస్పెన్సరీలో నైట్ షిఫ్ట్ లో 10:30 గంటలకు ఉండాల్సిన అంబులెన్స్ అర్ధరాత్రి ఒంటిగంటకు రావడం పలు అనుమానాలకు ఆజ్యాం పోస్తుంది. ముఖ్యంగా ఆ సమయంలో సింగరేణి అంబులెన్స్ కొత్తగూడెం ఏరియాలోని రుద్రంపూర్ కు ఎందుకు వెళ్లిందో అర్థం కాని పరిస్థితి. అంబులెన్స్ అర్ధరాత్రి ఒంటి గంటకు డిస్పెన్సరీకి వెళ్లడంతో అక్కడ బుద్ధుడు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డు సదరు డ్రైవర్ ను ప్రశ్నించినట్లు పక్కా సమాచారం. ఈ ఘటనపై ఏరియా జియం సైతం పూర్తిస్థాయిలో ఆధారాలతో సదరు వైద్యుడిని ప్రశ్నించినట్టు తెలుస్తుంది. దీంతో ఆ వైద్యుడు అంతన పొంతన లేని సమాధానం చెప్పినట్లు సమాచారం. గతంలోనూ సదరు వైద్యుడు సింగరేణి అంబులెన్స్ ను వ్యక్తిగత పనులకు వినియోగించుకున్న దాఖలాలు అనేకం ఉన్నాయనే విమర్శలు లేకపోలేదు. మరీ ముఖ్యంగా సింగరేణి సీఎంఓ సైతం ఇల్లందు వైద్యశాలను సందర్శించిన క్రమంలో సింగరేణి అంబులెన్స్ ను విధుల్లో ఉన్న




వైద్యులకు లంచ్, డిన్నర్, టిఫిన్ లను తీసుకొచ్చేందుకు సింగరేణి గెస్ట్ హౌస్ కు వెళ్తున్నట్లు దృష్టికి రావడంతో అంబులెన్స్ ను టిఫిన్లు, లంచ్, డిన్నర్ లను తీసుకొచ్చేందుకు వినియోగించవద్దని ఆదేశాలు సైతం జారీ చేశారు. అయినా కానీ అంబులెన్స్ ను సింగరేణి గెస్ట్ హౌస్ నుంచి టిఫిన్, లంచ్, డిన్నర్ తీసుకురావడం కోసం వినియోగిస్తూనే ఉన్నారు. ఇప్పటికే ఈనెల 12న సింగరేణి అంబులెన్స్ రుద్రంపూర్ వెళ్లిన ఘటన సింగరేణి విజిలెన్స్ అధికారుల దృష్టిలో ఉన్నట్టు తెలుస్తుంది. ఇల్లందు ఏరియాలో వైద్యుడు తన వ్యక్తిగత పనులకు సింగరేణి అంబులెన్స్ ను వినియోగించుకుంటున్నారని విజిలెన్స్ అధికారులు సదురు అంబులెన్స్ డ్రైవర్ ను విచారించడంతో అసలు విషయం తెలిసినట్లు సమాచారం. ఈ విషయంపై ఏరియా జిఎం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, ఇటీవల సింగరేణి డైరెక్టర్ ఇల్లందు పర్యటన నేపథ్యంలో ఎక్కువ సమయం సింగరేణి వైద్యశాలలోనే కేటాయించి అంబులెన్స్ దుర్వినియోగంపై రహస్యంగా విచారణ నిర్వహించినట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ స్పందించి ఇల్లందులో విధుల పట్ల నిర్లక్ష్యం, అధికార దుర్వినియోగానికి పాల్పడుతున్న సదరు వైద్యులపై పూర్తిస్థాయిలో విచారణ నిర్వహించి శాఖపరమైన చర్యలు తీసుకోని సంస్థను కాపాడాలని పలువురు కార్మికులు కోరుతున్నారు.

# సీతారామ చంద్రస్వామి వారి ఆలయాన్ని దర్శించుకున్న వికారాబాద్ జిల్లా కలెక్టర్



**భద్రాచలం,జూన్ 21,ప్రజాజ్యోతి**

భద్రాచలం నుండి జిల్లా కలెక్టర్ గా పదోన్నతి పై బదిలీ అయిన ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ప్రస్తుతం వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్ జైన్ కుటుంబ సభ్యులతో కలిసి శ్రీ సీతారామచంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు. శుక్రవారం నాడు స్వామి వారి దర్శనానికి వచ్చిన వికారాబాద్ జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులకు దేవస్థానం పర్యవేక్షకులు సాయిబాబా, అర్చక స్వాములు మేళతాళాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా బలపీఠం వద్ద పూజలు జరిపిన అనంతరం గర్భగుడిలో ప్రత్యేక పూజలు జరిపారు. అనంతరం శ్రీ లక్ష్మీ తాయారు అమ్మ వారిని, శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం అర్చక స్వాములు స్వామివారి విశిష్టతను తెలిపి, స్వామి వారి పట్టు వస్త్రాలు, తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వచనాలు పలికారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం డి ఈ రవీందర్రావు, అర్చక స్వాములు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవ వేడుకలు





**ఆళ్లపల్లి, జూన్ 21, ప్రజాజ్యోతి**

ఆళ్ళపల్లి మండలంలోని 12 గ్రామపంచాయతీ పరిధిలో యోగా దినోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జ్ ఎంపీడీవో శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుతం మారుతున్న కాలానికి అనుగుణంగా ప్రతి వ్యక్తికి యోగా ఎంతో అవసరమని యోగా వలన మానసిక ప్రశాంతత తో పాటుగా ఉత్సాహంగా, ఉల్లాసంగా ఉండటానికి యోగా ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ప్రస్తుతం యువకులు, పెద్దలు అందరు కూడా యోగ వైపు నడుస్తున్నారని గతంలో కంటే ప్రస్తుతం యోగాకి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారని తెలిపారు. గతంలో యోగ పట్టణాలలోనికే పరిమితమైందని, నేడు గ్రామీణ ప్రాంతాలలో మారుమూల ప్రాంతాల్లో కూడా యోగా నిర్వహిస్తున్నారని తెలియజేశారు. యోగా దినోత్సవం సందర్భంగా ప్రజల్లో అవగాహన పెంపొందించుకోటకు ప్రజలందరి ఆరోగ్యాలు మెరుగుపరచాలని, ఉద్దేశంతో మానసిక ప్రశాంతతతో పాటు ఆరోగ్యం కోసం యోగా ఉపయోగ ఉంటుందని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వరరావు స్థానిక హెచ్ఎం శాంతయ్య, ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ రేవంత్, డిప్యూటీ తాసిల్దార్ అనూష పంచాయతీ కార్యదర్శులు రమేష్, నాగరాజు, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, జీవన్, సతీష్, అన్వేష్, విజయ్ కుమారి, జబ్బర్, త్రివేణి, కార్యాలయ సిబ్బంది మోహన్ రెడ్డి నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఐటిడిఏ ముందు నిరసన ప్రదర్శన ను జయప్రదం చేయండి

**ఆళ్ళపల్లి, జూన్ 21, ప్రజాజ్యోతి**

ఆళ్ళపల్లి మండల కేంద్రములో గల ఆశ్రమ పాఠశాల హైస్కూల్ మర్కోడు నందు మధ్యాహ్న భోజన విరామ సమయం లో ఐటిడిఏ పరిధిలో గల ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్న తుల షెడ్యూల్ విడుదల చేయాలని నల్ల బ్యాడ్జి లు ధరించి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం టిపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జోగా రాంబాబు మాట్లాడుతూ గిరిజన సంక్షేమ శాఖ, విద్యారంగ, ఉపాధ్యాయుల, విద్యా ర్థుల సమస్య లు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నిరసన కార్యక్రమములు ఉధృతం చేయాలనీ ఆయన ఒక ప్రకటన లో పిలుపు నిచ్చారు. గిరిజన సంక్షేమ శాఖ లో సవరించిన సర్వీస్ రూల్స్ వెంటనే ప్రకటించాలని, బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ను విడుదల చేయాలని, కన్వర్ట్ డ్ ఆశ్రమ పాఠశాలల కు పోస్టులను మంజూరు చేయాలని, వ్యాయామ పండితులు, పోస్టులను పాఠశాల సహాయకులు గా పదోన్నతులు కల్పించాలని, ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపా ధ్యాయుల.పోస్టులను మంజూరు చేయాలని, జీవో 317అప్పీళ్ళ ను



పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 24న ఐటిడిఏ కార్యాలయం ఎదుట జరుగు నిరసన ప్రదర్శన కు ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో కదలి రావాలని పిలు పు నిచ్చారు. ఈ కార్యక్రమం లో టి పి టి ఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి చాట్ల శ్రీను వాస రావు, ప్రధానోపాధ్యాయులుబావ్ సింగ్, లక్ష్మి బాయ మ్మ, హైమా వతి, పూర్ణ, నాగమణి, భానుచందర్, జోగయ్య, రాంబాబు, కవీందర్, వసంత రావు, వెంకన్న, రవీందర్, బాలకృష్ణ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యబుద్ధులు చెప్పాల్సిన సారే... బుద్ధి తప్పిన తీరు

**విద్యార్థులకు బరువుగా మారుతున్న గురువు**
**మద్యం మత్తులో పాఠశాలకు హాజరైన ఉపాధ్యాయుడు,**
**గొడ్ల కొట్టంలోకి ఈడ్చుకెళ్లిన గ్రామస్తులు...**

*ములకలపల్లి, జూన్ 21, ప్రజా జ్యోతి:*

విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించాల్సిన సారే.. బుద్ధి తప్పిన తీరు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులను ఆందోళనకు గురిచేస్తుంది... విద్యాబుద్దులు నేర్పి రేపటి పౌరులను తీర్చిదిద్దాల్సిన గురువు, సోయి మరిచేలా ఫుల్లుగా మద్యంసేవించి పాఠశాలకు హాజరైయ్యాడు. వివరాల్లోకి వెళితే మండలంలోని తిమ్మంపేట





పంచాయితీ రాజీవ్ నగర్ గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న పత్తిపాటి వీరయ్య శుక్రవారం ఫుల్ గా మద్యం సేవించి పాఠశాలకు వచ్చాడు. గమనించిన విద్యార్థులు తల్లిదండ్రులకు సమాచారం ఇచ్చారు. సోయిలేకుండా తాగి బడి ఆవరణలో పడిపోయి దొర్లుతున్న వీరయ్యను స్థానికులు ఈడ్చుకెళ్ళి సమీపంలోని ఎడ్ల కొట్టంలో ఉంచారు. విద్యాశాఖ ఉన్నతాధికారులకు సమాచారం ఇచ్చారు. ఇలా ఉపాధ్యాయులు మద్యం సేవించి పాఠశాలకు రావడం మూలంగా తమ పిల్లల భవిష్యత్ ఏమిటని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన గురువులు ఇలా దారి తప్పుతున్న తీరును ఉన్నతాధికారులు గమనించి తగిన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## ఘనంగా అంతర్జాతీయ యోగ దినోత్సవ వేడుకలు




*బూర్గంపాడు, జూన్ 21, ప్రజాజ్యోతి*

అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల నందు ఎంపీడీవో జమలారెడ్డి, ఏపీవో విజయలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం నాడు యోగ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యోగ మరియు ధ్యానానికి సంబంధించిన యోగాసనాలను నేర్పించారు. యోగా వలన ప్రజల కలిగే ప్రయోజనాలను తెలిపారు. ఆధునిక ప్రపంచంలో మనిషి ఉరుకుల పరుగుల జీవితంలో ఒత్తిడిని తగ్గించుకునేందుకు యోగాసనాలు ధ్యానం వంటివి ఎంతగానో ఉపయోగ పడతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు యోగాను చేయడం ద్వారా మానవుని జీవనశైలిలో భాగంగా నేర్చుకోవాలని అన్నారు. ఒత్తిడి లేని జీవితాన్ని పొందగలగాలి అంటే శారీరకంగా మానసికంగా అలసటకు దూరం చేసుకోవడం తేలిక అవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ వెంకట్, టిఏలు, గ్రామపంచాయతీ సెక్రటరీలు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి వేడుకలు



*బూర్గంపహాడ్, జూన్ 21, ప్రజాజ్యోతి*

తన జీవితాంతం తెలంగాణ ఉద్యమ భావజాల వ్యాప్తి కోసం కృషి చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి సందర్భంగా వారిని స్మరించుకుంటూ బూర్గంపహాడ్ మండలం సారపాక ప్రధాన కూడలిలో.. బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళులర్పించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల కార్యనిర్వహన అధ్యక్షులు జలగం జగదీష్, సారపాక పట్టణ అధ్యక్షులు కొనకంచి శ్రీనివాస్,మండల నాయకులు చుక్కపల్లి బాలాజీ,బిట్ర సాయిబాబా, బి ఆర్ టి యు యూనియన్ అధ్యక్షులు సానికొమ్ము శంకర్ రెడ్డి ,యూత్ అధ్యక్షులుసోము లక్ష్మీ చైతన్య రెడ్డి, భూక్య క్రిష్ణ,ఎస్ సి సెల్ మండల అధ్యక్షులు వలదాసు సాలయ్య, బి సి సంగం నాయకులు బెజ్జంకి కనకా చారి, కనుక వెంకటేశ్వర్లు, చట్టి ఆంజనేయులు, దాసరి మోహన్ రావు, అరుణ్ ప్రసాద్, సూదిపాక ఈశ్వర్, బొంతపల్లి రాము, సతీష్, రాజు, కోటమర్తి వెంకటేశ్వర్లు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేని

**జెపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి**

*జూలురూపాడు, జూన్ 21, ప్రజాజ్యోతి*

ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని జెపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు అన్నారు. తెలంగాణ సిద్ధాంత కర్త, జయశంకర్ వర్ధంతి పురస్కరించు కొని జెపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన నవ భారత్ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ కృష్ణ , ప్రధాన ఉపాధ్యాయులు లక్ష్మీ నరసయ్య, బీఎస్పీ పార్టీ మండల అధ్యక్షులు తంబర్ల నరసింహారావు, చాకలి ఎస్సీ సాధన కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముదిగొండ



వెంకటప్పయ్య మరియు ఉపాధ్యా యులు తదితరులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జెపిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ఇడుపుల రాజు మాట్లాడుతూ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన నష్టాలను, కష్టాలను.. తెలంగాణ రాష్ట్ర అవస రాన్ని ప్రజలకు వివరిస్తూ, ప్రజల్లో ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. తెలంగాణ రాష్ట్ర సాధనే శ్వాసగా, ధ్యాసగా నడిపిన పోరాటం, ఆయన జీవితం మహోన్నత మైనది. తెలంగాణ ప్రాంతం ఆంధ్ర పాలకుల వల్ల అణగారిపోయి అభివృద్ధికి నోచుకోకుండా ఉందని వారి నుండి విముక్తి కోసం తెలంగాణ వెన్నంటి ఉండి తెలంగాణ ప్రాంతంలో మన నీళ్లు,మన నిధులు,మన ఉద్యోగాలు కావాలని, కోరుకునే వ్యక్తులలో మొదటి వ్యక్తి జయశంకర్ అని అన్నారు.

ఆశయాలను బంగారు తెలంగాణ కోసం నిత్యం తపించే గొప్ప ఆదర్శవాది అని అన్నారు. వారి మరణం తెలంగాణ ప్రాంత ప్రజలకు తీరని లోటు అని అన్నారు.

## ప్రజా పాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే



*దమ్మపేట, జూన్ 21, ప్రజాజ్యోతి*

దమ్మపేట మండలం గండుగలపల్లి, క్యాంపు కార్యాలయం లో శుక్రవారం నిర్వహించిన ప్రజా పాలనలో అశ్వారావుపేట నియోజకవర్గం నలుమూలల నుంచి పలు గ్రామాలకు సంబంధించిన ప్రజలు పలు సమస్యలతో ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ కు రాగా, మర్యాదపూర్వకంగా వారందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలు క్షుణ్ణంగా వింటూ వాటి పరిష్కారానికి వారి ముందే సంబంధిత అధికారులతో మాట్లాడురు. ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రతి సమస్యను పరిష్కరించమని అధికారులకు పలు సూచనలు చేశారు.

## ఎమ్మెల్యే కూనంనేనిని కలిసిన మైనార్టీ నాయకులు



*కొత్తగూడెం, జూన్ 21, ప్రజాజ్యోతి*

ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కల్సిన రాష్ట్ర మైనారిటీ నాయకులు, ఉర్దూ ఘర్ ప్రెసిడెంట్ నయీమ్ ఖురేషి కొత్తగూడెం శుక్రవారం ఉదయం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుని క్యాంపు ఆఫీస్ లో కలిసిన ఉర్దూ ఘర్ కమిటీ ఉర్దూ ఘర్ మరమ్మత్తు, రినోవేషన్ కొరకు 20 లక్షలు నిధులు కోరుతు, కొత్తగూడెం బోడుగుట్ట ఇదిగా వద్ద ఉన్న స్థలాన్ని ఖాబ్రాస్తాన్, ముస్లిమ్ స్మశావటిక కు కేటాయించాలని కొరటమైనది. జిల్లా కేంద్రమైన కొత్తగూడెం లో గత 50 ఏండ్ల నుండి ఒకే ఖాబ్రాస్తాన్, స్మశానవటిక ఉన్నప్పటికీ ఖాననానికి స్థలం సరిపోగ మరో ఖాబ్రాస్తాన్ కేటాయించాలని గత 10 సవంత్సరాల నుంచి ముస్లిమ్ ప్రజలు కోరుతున్న విషయం తెలిందే కావున ఆమ్మెల్యే చురవ తీస్కొని ఉర్దూఘర్ మరమ్మత్తులు కొరకు నిధులతో పాటు ఖాబ్రాస్తాన్ స్థలం కేటాయించాలని కోరుతూ వినీతి పత్రాన్ని మ్మెల్యే కూనంనేని సమర్పించడం జరిగిందని నయీమ్ ఖురేషి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉర్దూఘర్ సెక్రటరీ మహమ్మద్ షరీఫ్, అమీర్ ఖాద్రి, జావీద్ సతే, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను పరామర్శించిన వీరారెడ్డి



*బూర్గంపాడు, జూన్ 21, ప్రజాజ్యోతి*

పినపాక ఎమ్మెల్యే వెంకటేశ్వర్లు మాతృమూర్తి పాయం రాములమ్మ ఇటీవల మృతి చెందారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మొరంపల్లి బంజర గ్రామ కమిటీ అధ్యక్షులు నగులూరి వీరారెడ్డి, సిపిఐ మండల నాయకులు అలవాల సీతారామరెడ్డి లు శుక్రవారం వారి నివాసానికి వెళ్లి పరామర్శించారు. అనంతరం రాములమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి. ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## జయశంకర్ సార్ కు నివాళులు అర్పించిన టిబిజికెయస్ నాయకులు



**మణుగూరు, జూన్ 21, ప్రజాజ్యోతి**

ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతి సందర్భంగా పీవీ కాలనీ ఏరియాలోని జయ శంకర్ సార్ టిబిజికెయస్ కార్యాలయంలో జయ శంకర్ సార్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. టి బి జి కె యస్ ఏరియా ఇన్ చార్జి నాయకులు నాగెల్లి కొత్తగట్టు, రామచారి జయ శంకర్ సార్ చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ జయశంకర్ సార్ చివరి శ్వాస వరకు తెలంగాణ రాష్ట్ర సాధన కోసమే తపించారని అయన ద్యాస, శ్వాస సమైక్య పాలనలో ఉన్న తెలంగాణను విముక్తి చేసి స్వయం పాలన గా చూడాలని తపించిన గొప్ప వ్యక్తిత్వం ఉన్న మహానుభావుడని అయన ఆశయాల కు అనుగుణంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారంత నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఇజ్రాయిల్, కొత్తగట్టు రామ చారి,బంగారి పవన్ కుమార్, రాజ్ కుమార్ మునిగేలా నాగేశ్వర రావు, ఇమ్రాన్, నరేంద్ర కుమార్, మస్తాన్, రాజేష్ పాల్గొన్నారు.

## మునగ సాగుపై అవగాహన



**టేకులపల్లి, జూన్ 21, ప్రజాజ్యోతి:**

మునగ సాగుపై మండలంలోని గంగారం గ్రామంలో రైతులకు కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారి ఏడిఏ వాసవి రాణి రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు గత కొన్ని సంవత్సరాల నుండి వరి సాగు చేయడం వలన పెట్టుబడి లో కానీ, దిగుబడిలో కానీ తేడా లేదన్నారు. రైతులు ఒక ఎకరంలో 36 గుంటలు మునగ పంట, నాలుగు కుంటల్లో ఫార్మా పాండ్ను వేసుకుంటే గ్రామీణ ఉపాధి హామీ కింద మునగ వేసుకోవడానికి గుంతలు తవ్వడానికి ఫండింగ్ ఇస్తామని తెలిపారు. ఎకరానికి 1000 మొక్కలు వేసుకోవాలని సూచించారు. ప్రస్తుత కాలంలో అందరికీ పోషక లోపం ఉన్నందున మునగ వేసుకోవడం వల్ల మునగ ఆకులో పీచు పదార్థాలు, క్యాల్షియం, ఐరన్ ఉండడం వల్ల ఆరోగ్యం మెరుగు అవుతుందని తెలిపారు. మునగ మొక్కలు గాలికి పడిపోకుండా చుట్టూ టేకు మొక్కలు వేసుకోవాలని కోరారు. కలుపు రాకుండా మల్చింగ్ షీట్లను వేసుకోవాలని తెలిపారు. ఎకరానికి రూ. లక్ష నుంచి రూ. 4 లక్షల వరకు ఆదాయం వస్తుందన్నారు. మార్కెట్ లో రేటు పడిపోతే చెట్టుకు కాయలను అలాగే ఉంచితే కాయల్లోని గింజలు ముదరడం వల్ల గింజల నుంచి వచ్చే నూనె 50 ఎం. ఎల్, రూ. 500ల దర వస్తుందని తెలి పారు. అలాగే ఫార్మ్ పాండ్ లో కొర్ర మేను పెంచడం వలన కేజీ రూ. 250 నుండి రూ. 400 ఆదాయం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ అన్న పూర్ణ, ఏఈఓ శ్రావణి, రైతులు పాల్గొన్నారు.

# బొగ్గు బ్లాక్‌లను సింగరేణికి అప్పగించాలి





**ఇల్లందు, జూన్ 21, ప్రజాజ్యోతి:**

తెలంగాణలోని శ్రావణ్ పల్లితో పాటు మిగిలిన బొగ్గు బ్లాక్ లను బేషరతుగా సింగరేణికి అప్పగించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటియూసి) బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐటియూసి ఆధ్వర్యంలో ఇల్లందు ఏరియా జెకె ఓసి, సిహెచ్పి, సెక్యూరిటి డిపార్ట్మెంట్ ల వద్ద బొగ్గు గనుల వేలాన్ని నిరసిస్తూ నల్ల బ్యాడ్జీలు ధరించి అధికారులకు వినతిపత్రాలు అందజేశారు. వారు మాట్లాడుతూ దేశంలో బొగ్గు బ్లాక్ ల వేలం పాటని ఏఐటీయూసీ వ్యతిరేకిస్తుందన్నారు. సార్వత్రిక ఎన్నికల ముందు సింగరేణిని ప్రైవేటికరించబోమని, ఆ ఆలోచన లేదని ప్రధానమంత్రి హెూదాలో ప్రకటన చేసిన మోడీ ప్రభుత్వం నేడు జరగబోయే బొగ్గు గనుల వేలం పాటలో తెలంగాణలోని శ్రావణ్ పల్లి బొగ్గు బ్లాక్ ను చేర్చడం దేనిని నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సింగరేణి విస్తరించి ఉన్న ప్రాంతాల లోని బొగ్గు బ్లాక్ లను సింగరేణికి కేటాయించాలని తద్వారా ఈ ప్రాంత ప్రజలకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఇంతకు ముందు ప్రైవేట్ వారికి కేటాయించిన సత్తుపల్లి, కోయగూడెం బ్లాక్ లను కూడా సింగరేణికే కేటాయించాలని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 21న జరిగే మంత్రివర్గ సమావేశంలో ఆ మేరకు తీర్మానం చేసి కేంద్రానికి సింగరేణికి గనులు కేటాయించాలని లేఖ రాయాలని కోరారు. సింగరేణిలో 42 వేల మంది రెగ్యులర్, 22 వేల మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేస్తున్నారని, రాష్ట్రంలో 40 బొగ్గు గనుల్లో బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని, ప్రస్తుతం 70 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి అవుతుందని తెలిపారు. 2030 కల్ల బొగ్గు ఉత్పత్తి తగ్గిపొయో ప్రమాదం ఉందని, అందుకు అదిగమించాలంటే నూతన గనుల అవష్యకత అవసరం ఉందన్నారు. నూతన గనులపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు బొగ్గు బ్లాకులను సింగరేణికే కేటాయించాలని కోరారు. సింగరేణి సంస్థ రక్షణ, కార్మికుల హక్కుల పరిరక్షణ కొరకు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ ఎల్లప్పుడూ పోరాడుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. ప్రభుత్వాలు ప్రజలు, కార్మికుల అభిప్రాయానికి వ్యతిరేకంగా ప్రైవేట్ సంస్థకు అప్పగిస్తే ఏఐటియుసి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలొ బ్రాంచ్ సహయ కార్యదర్శి గడదాసు నాగేశ్వరరావు, ఫిట్ కార్యదర్శులు సంజీవ చారి, నూనె శ్రీనివాస్, దాట్ల వెంకటేశ్వర్లు, ఎస్. రవి, జక్కుల శ్రీనివాస్, ప్రసాద్ రెడ్డి, గౌతమ్ రావు, వాసం వెంకటేశ్వర్లు, హూస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా రైతు పూజోత్సవ వేడుకలు





**భద్రాచలం, జూన్ 21, ప్రజాజ్యోతి**

భద్రాచలంలోని కోరిన కోర్కెలు తీర్చే కల్ప వృక్ష నారసింహ సాలగ్రామ దివ్య సన్నిధిలో ఈరోజు జేష్ఠ పౌర్ణమిని పురస్కరించుకుని వివిధ పుణ్యక్షేత్రాల నుండి తెచ్చిన మట్టికి ప్రత్యేక పూజలు చేసి ఆ మట్టిని రైతులకు అందజేయడం జరిగినది.రైతు బాగుంటేనే లోకం బాగుంటుందని భూ వరాహ హెూమం నిర్వహించి ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వచ్చిన రైతన్నలకు మృతిక ప్రసాదాన్ని అలానే విజయోత్సవ కంకనాన్ని ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి ఆధ్వర్యంలో రైతన్నలకు అందజేయడం జరిగినది. ఈ సందర్భంగా చైతన్య స్వామి మాట్లాడుతూ సకల మానవాళికి అన్నం పెట్టే రైతన్న ఒకవైపు కాలం కలిసి రాక వర్షాలు అదునుకి సకాలంలో లేక ప్రాణాలు తీసుకుంటుంటే మరో వైపు మనం సృష్టించే కల్తీ విత్తనాలు మందులతో పంట దిగుబడి రాక ఆ మందునే త్రాగి ప్రాణాలు తీసుకుంటున్నాడని,ఎంతో మంది రైతులు ఆలి పుస్తెలు అమ్మి అప్పులు కట్టి అవమాన భారంతో కన్నుమూస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారని, రైతుపై సవతి తల్లి ప్రేమ భవిష్యత్ తరాలకు ఎంతో ప్రమాదమని రాను రాను పంటలు పండించే వారు తగ్గి తినే వారు పెరిగే అవకాశం ఉన్నదని ఇలానే జరిగితే భవిష్యత్తు లో వ్యవసాయ రంగంలో రైతు అనే వాడే ఉండడని ఆనాడు లోకాన కరువు పెరుగుతుందని అందుకే దేశం బాగుండాలంటే రైతులను ప్రోత్సాహహించాలని సమాజం లో ప్రతి రైతుకి గౌరవం ఇవ్వాలని అన్నారు.రైతులు బాగుండాలనే ఉద్దేశ్యం తో అనేక దివ్య క్షేత్రాలు నుండి తెచ్చిన మట్టికి గత ముప్పై రెండు రోజులుగా విశేషంగా పూజలు చేసి నేడు జేష్ఠ పౌర్ణమి ని పురస్కరించుకొని భూవరాహ హెూమం శ్రీమహాలక్ష్మీ హెూమం చేసి ప్రతి రైతుకి విజయోత్సవ తిలకం దిద్ది రక్ష కట్టి ఆ మృత్తికా ప్రసాదాన్ని అందించడం జరిగినదని అన్నారు. ఈ మృత్తికా ప్రసాదం తీసుకుంటే సమృద్ధిగా పంటలు పండుతాయని ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి వందల మంది రైతులు కాలినడకన రావడం జరిగినదని అన్నారు.నేటి నుండి మూడు రోజులపాటు ఈ మృత్తికా ప్రసాదాన్ని అందిస్తామని కల్పవృక్ష నారసింహుని సన్నిధిలో సుమారు ఇంకా లక్ష మంది రైతులకి అందించడానికి సరిపడా ఈ దివ్య ప్రసాదం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు డా. కృష్ణ చైతన్య స్వామి రైతులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైలు ప్రమాదంలో వ్యక్తి మృతి

**కొత్తగూడెం, జూన్ 21, ప్రజాజ్యోతి**

ప్రమాదవశాత్తు కొత్తగూడెం రైల్వే స్టేషన్ లో ప్లాట్ఫారంపై నీళ్లు నిలువ ఉండడంతో రైలు ఎక్కబోయి కాలుజారి రైలు కింద పడిన సంఘటనలో ఓ వ్యక్తి శుక్రవారం దుర్మరణం పాలయ్యాడు. వివరాల్లోకి వెళితే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండలంలోని హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన మేదర మహమ్మద్ శుక్రవారం ఉదయం ఐదు గంటలకు కొత్తగూడెం నుంచి హైదరాబాద్ వెళ్లేందుకు స్థానిక రైల్వే స్టేషన్లో కాకతీయ ఎక్స్ప్రెస్ రైలు ఎక్కి వెళ్లేందుకు వెళ్లాడు. రైలు కదులుతుండడంతో తాను రైలు ఎక్కేందుకు ప్రయత్నించాడు ఈ ప్రయత్నంలో ప్లాట్ఫారం పై ఉన్న నిలువ నీటిలో అతని అడుగు పడడంతో కాలుజారి ప్లాట్ఫారంకు రైలుకు మధ్య పడిపోయాడు. దీంతో తీవ్ర గాయాలు పాలైన మహమ్మద్ ను అక్కడున్న రైల్వే పోలీసులు వెంటనే అతనిని బయటికి తీసి వైద్య చికిత్సల కోసం హుటాహుటిన కొత్తగూడెం ఏరియా ఆసుపత్రికి తరలించారు . చికిత్స పొందుతూ మేదర మహమ్మద్ మృతి చెందాడు. ఆయనకు భార్య పిల్లలు ఉన్నారు . రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# ఉపాధి హామీ కార్మికుల సమస్యలు తీర్చాలి

**దుమ్ముగూడెం, జూన్ 21, ప్రజాజ్యోతి**

మండల పరిధిలోని మొలకపాడు సాకిరేవు చెరువు దగ్గర కరువు పని కార్మికులు పనిచేస్తున్న ములకపాడు దుమ్ముగూడెం రెండు టీములు ఒకే చోట పని చేస్తుండగా సిపిఐ ఎంఎల్ మాసు లైన్ ప్రజాపంథ అనుబంధ సంఘం రాజకీయ వ్యవసాయ కార్మిక సంఘం భద్రాచలం డివిజన్ కార్య దర్శి దాసరి సాయన్న పని ప్రదేశాన్ని సందర్శించి సాయన్న మాట్లాడుతూ కార్మికుల సమస్యలు అడిగి తెలుసు కున్నాడు . ఏప్రిల్ మే జూన్ 21వ తేదీ వరకు పనిచేసిన 80 లేదా 100 రూపాయలు మాత్రమే పడుతు న్నాయని, మంచినీళ్లు టెంటు మెడిక ల్ కిట్టు ఏప్రిల్ నుంచి జూన్ వరకు మాకు ఎటువంటి సదుపాయాలు లేవని,



దుమ్ముగూడెం నుంచి మొలక పాడు వరకు ఆటో కి 30 రూపాయలు చార్జి అవుతుందని, అయినా పని మానేయకుండా చేస్తున్నామని, మా కార్మికులకి కొలతలతో సంబంధం లేకుండా 600 రూపాయలు ఇవ్వా లని డిమాండ్ చేస్తున్నారు. సాయన్న మాట్లాడుతూ భద్రాచలం డివిజన్లో ఉపాధి హామీ కార్మికులకు కనీస వేతన చట్టం ప్రకారం రోజు కూలి 600 రూపా యలు ఇవ్వాలని, అవకతవకలు సరి చేయాలని, భద్రాచలం డివిజన్లో సోషల్ ఆడిట్ జరపాలని, అప్పుడే ఉపాధి హామీ పనుల్లో ఉన్న అధికారులు చేస్తున్న నిర్లక్ష్యం, మస్టర్లో వేసే పద్ధతి, కొలతలు కూడా 15 రోజులకి కొలవడం సరైంది కాదని, పని ప్రదేశాల్లో అధికారుల పర్యవేక్షణ లోపం ఉందని అన్నారు. ఉపాధి హామీ సోషల్ ఆడిటు పతి మండలం లో జరపాలి. కొలతలతో సంబంధం లేకుండా రోజు కూలి 600 రూపా యలు ఇవ్వాలి. పని ప్రదేశంలో మెడికల్ కీర్తితో సహా అన్ని సౌకర్యా లు కల్పించాలి. ప్రతి గ్రూపుకి మెటు ్లను ఏర్పాటు చేయాలి నెల జీతం ఇవ్వాలి5 ఇంట్లో ప్రతి కుటుంబానికి ఒక్కో మనిషికి 200 రూ, రోజులు పని దినాలు కల్పిం చాలి. పెండింగ్ లో ఉన్న మెట్ల జీతాలు ఇవ్వాలి. ఉపాధి కార్మికులకు సోషల్ ఆడిటు జరపాలి. ఈ కార్యక్రమంలో ములకపాడు ఆప్కా చంద్రయ్య ఆప్కా సునీత కారం శ్రీరాములు సోందే అచ్చమ్మ దుమ్ము గూడెం నుండి పొల్లి రమణ, జయమ్మ, సత్యవతి, వీరమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలి

**టేకులపల్లి, జూన్ 21, ప్రజాజ్యోతి:**

గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ ను వెంటనే విడుదల చేయాలని టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోత్ హరిలాల్ నాయక్ డిమాండ్ చేశారు. గిరిజన సంక్షేమ శాఖలో పని చేస్తున్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న మూడు దశల పోరాట కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం ముఖ్యమంత్రికి పోస్టు కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. మండలంలోని కోయగూడెం ఆశ్రమ ఉన్నత పాఠశా లలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులకు కేటాయించబడుతున్న హాస్టల్ అదనపు విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వంపై అదనపు ఆర్థిక భారం పడనందున సూపర్ న్యూమరరీ పోస్టులన్నింటినీ రెగ్యులర్ పోస్టులుగా మార్చి కన్వర్టెడ్ లేదా అప్ గ్రేడెడ్ ఆశ్రమ పాఠశాలలో సర్దుబాటు చేయాలని సూచించారు. రెగ్యులర్ పోస్టులలో అప్రెంటిస్ ఉపాధ్యాయులుగా నియమించబడిన వారిలో కొందరికి కోర్టు ఉత్తర్వుల ప్రకారం రెగ్యులర్ స్కేలు వర్తింపజేసినట్లుగానే కోర్టు ఉత్తర్వులను తెచ్చుకున్న మరికొందరికి కూడా రెగ్యులర్ స్కేలును వర్తింప జేయాలన్నారు. ఏకైకృత సర్వీసు నిబంధనలు రూపొందించి ఉపాధ్యాయులు ఉద్యోగుల సంఖ్య దామాషాన అనుసరించి



ఉన్నత స్థాయి డిప్యూటీ డైరెక్టర్, డిటిడిఓ, ఏటిడిఓ, ఏవో పదోన్నతులు కల్పించాలని, జీవో 317 అమలు తర్వాత సూపర్ న్యూమరరి పోస్టులలో పనిచేస్తున్న ఉపాధ్యాయులను రెగ్యులర్ ఖాళీలలో సర్దుబాటు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రంలో అన్ని ఐటీడీఏ కేంద్రాలలో ఈనెల 24వ తేదీ భారీ ఎత్తున శాంతియుత నిరసన ర్యాలీ నిర్వహించబోతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ జిల్లా కౌన్సిలర్ ఈ.ముత్తయ్య, మండల కార్యదర్శి ఎం. శారద, కార్యకర్తలు కె.లాలయ్య, టి.శ్రీనివాసరావు, బి. సైదులు, జె.సామ్య, సిహెచ్.వీరన్న, బి.నాగేశ్వరరావు, సిహెచ్.జానకి, జి.రవికుమార్, జి.భద్రు తదితరులు పాల్గొన్నారు.

# ముంపు ప్రాంతాలను కాపాడండి మహా ప్రభో..

**- తక్షణమే వరదల సమావేశాలు నిర్వహించాలి**

**- ప్రజలకి సౌకర్యవంతమైన పునరావాస కేంద్రాలను గుర్తించాలి**

**- బాధిత గ్రామాలను గుర్తించి రక్షణ చర్యలకు పూనుకోవాలి**

**- వరదల సమయంలో మండలానికి ఎన్ డి ఆర్ ఎఫ్ సిబ్బందిని నియమించాలి**

**చర్ల, జూన్ 21, ప్రజాజ్యోతి:**

చర్ల మండలంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా పార్టీ కార్యాలయంలో మండల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ నాయకుడు కొండ చరణ్ మాట్లాడుతూ రానున్న మూడు నెలలు పూర్తిగా వరదల సమయమని ప్రజలు ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకొని భయపడుతూ జీవించే సమయం అని అన్నారు. ప్రమాదం పొంచి ఉన్నప్పటికీ నేటి వరకు అధికారులు వరదల సమీక్ష సమావేశాలు నిర్వహించకపోవడం సరైనది కాదు అని విమర్శించారు. గతంలో కూడా ఇదే విధంగా నిర్లక్ష్యం వహించడం వల్ల ప్రజలు వరదల కారణంగా ముంపుకు గురై పంటలు మునిగిపోయి వందలాది సంఖ్యలో ఇల్లు మునిగిపోయి తీవ్రంగా ఇబ్బందులకు గురయ్యారని తెలిపారు. కలెక్టర్ వరద ప్రాంతాల్లో పర్యటించినప్పటికీ క్షేత్రస్థాయి పరిశీలన జరగలేదని అన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని పొంచి ఉన్న వరదల ప్రమాదాన్ని అంచనా వేసే దానికోసం ప్రజల్ని రక్షించడానికి కోసం సమీక్ష



సమావేశాలు నిర్వహించాలని ప్రజలకు సౌకర్యవంతమైన పునరావాస కేంద్రాలను గుర్తించాలని అన్నారు. ప్రభుత్వమే లాంచీలను కొని వరదల సమయంలో ప్రజలను రక్షించే దాని కోసం ఉపయోగించాలని కోరారు. ముంపుకు గురయ్యే గ్రామాలను ముందుగానే గుర్తించాలని అన్నారు. వరదల సమయంలో ప్రాణాలకు తెగించి ప్రజల రక్షణకై చర్యలు చేపడుతున్న పోలీసు వారికి ప్రజలకు సహాయంగా ఎన్ డి ఆర్ ఎఫ్ అధికారులను ముందస్తుగానే రంగంలోకి దించాలని కోరారు. వరద బాధిత కుటుంబాలకు మేరక ప్రాంతంలో ఐదు సెంట్ల ఇంటి స్థలాన్ని కచ్చితంగా కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనియెడల కచ్చితంగా భవిష్యత్తులో పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కొండ కౌశిక్ చెన్నం మోహన్ , మెహమదా మైపా రవి తదితరులు పాల్గొన్నారు.

## పత్తి పంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి



**టేకులపల్లి, జూన్ 21, ప్రజాజ్యోతి:**

మండలంలోని 9 మైల్ తండా పరిధిలోని పత్తి పంటలను శుక్రవారం జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ 60 నుండి 75 శాతం వర్షపాతం నమోదైన తర్వాత 15 నుంచి 20 సెంటిమీటర్ల లోతు తడిసిన తరువాత రైతులు వర్షా ఆధారితమైన పత్తి పంట, లేదా మొదలైన పంట విత్తనాలను విత్తుకోవాలని సూచించారు. పత్తి మొక్కలు ఎర్రబడితే మెగ్నీషియం సల్ఫేట్ ను పిచికారీ చేయాలన్నారు పత్తి లో ఎండు తేగులు గమనించి దాని నివారణకు ఒక లీటర్ నీటికి మూడు గ్రా ముల కాపర్ ఆక్సిరైడ్ ఐదు గ్రాముల ట్రైకోడెర్మా పొడిని కలుపుకొని ఆ ద్రావ ణాన్ని మొక్కల మొదలు తడిచేటట్లు పిచికారి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఓ అన్నపూర్ణ, మండల అగ్రికల్చర్ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

## యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం



**ఇల్లందు, జూన్ 21, ప్రజాజ్యోతి:**

యోగాతోనే సంపూర్ణ ఆరోగ్యం అని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర హైకోర్టు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ఆదేశాల మేరకు ఇల్లందు పిడిఎం కోర్టు ఆవరణంలో శుక్రవారం ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వహించారు. ఇల్లందు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ యోగ అనేది వ్యాయామ పద్ధతి కాదని, యోగా మనిషి తాను చేరుకోగల అత్యున్నత స్థితికి చేరవేసే ఒక సంపూర్ణ సాంకేతిక పరిజ్ఞానమని పేర్కొన్నారు. యోగా అంటే ఐక్యం అని అర్థమని, మీరు అన్నిటితో ఐక్యమైతే అదే యోగా అని సమాజంలో వివిధ రకాల వ్యక్తులతో సామరస్యం కలిగి సమన్వయ సహకారాలతో ఉంటారని తెలిపారు. యోగా వల్ల స్ఫూర్తివంతమైన ఆలోచనలు కలిగి ఉండడం జరుగుతుందన్నారు. అదేవిధంగా ఆధ్యాత్మిక మార్గాల్లో ఒకటైన యోగా చేరవలసిన గమ్యం వైపు సక్రమంగా అడుగులు వేసేలా తీర్చిదిద్దుతుందని వివరించారు. మనసుకు సుస్థిరత్వాన్ని కలిగించి ఖచ్చితమైన మార్గ సంకేతాలతో నిర్దిష్టమైన లక్ష్యాన్ని చేరుకునేలా యోగా మలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ భూక్యా రవి కుమార్ నాయక్, ప్రధాన కార్యదర్శి కాంపల్లి ఉమా మహేశ్వర రావు, జాయింట్ సెక్రటరీగా కీర్తి కార్తిక్, సీనియర్ న్యాయవాది పిరమిడ్ వెంకటేశ్వర్లు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## 4వ తరగతి ప్రవేశాలకు ఎంపికలు

**ఇల్లందు, జూన్ 21, ప్రజాజ్యోతి:**

హైద్రాబాద్ లోని హకీంపేట స్పోర్ట్స్ స్కూల్ లో 4వ తరగతిలో ప్రవేశాల నిమిత్తం ఈనెల 24న ఇల్లందు మండల స్థాయిలో ఎంపికలు సింగరేణి ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో నిర్వహించబడునని మండలం విద్యా శాఖ అధికారి పిల్లి శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ మండల స్థాయిలో ఎంపిక చేయబడిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొనాలన్నారు. అనంతరం రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసి ప్రవేశాలు కల్పించబడునని పేర్కొన్నారు. అర్హత గల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో చదువుతున్న విద్యార్థులు 4వ తరగతిలో ప్రవేశాల నిమిత్తం మండల స్థాయిలో 24వ తేదీన జరుగు ఈ ఎంపికల్లో పాల్గొనాలని కోరారు. ప్రవేశాల ఎంపిక పోటీల వివరాలకు పిడి ఎ. రాంబాబు, సెల్ 9701915754 నెంబర్ లో సంప్రదించాలని కోరారు. 4 వతరగతి ప్రవేశాల ఎంపికలో పాల్గొనే విద్యార్థులు సెప్టెంబర్ 1, 2015 నుండి ఆగస్ట్ 31 2016 మధ్యలో జన్మించి ఉండాలని తెలిపారు. ఈ సంవత్సరం ఏదైనా పాఠశాలలో 4వ తరగతి చదువుతూ ఉండాలన్నారు. ప్రాథమిక పాఠశాలల హెచ్ యంలు ఆసక్తిగల విద్యార్థులకు వారి తలిదండ్రులకు తెలియజేయాలని సూచించారు. ఆసక్తిగల విద్యార్థులు ప్రస్తుతం చదువుతున్న పాఠశాలల నుండి స్టడీ సర్టిఫికేట్ తో పాటు 10 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో హాజరు కావాలని కోరారు.

## రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘ పట్టణ ప్రధాన కార్యదర్శిగా రాజేందర్



ఇల్లందు, జూన్ 21, ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఇల్లందు పట్టణ ప్రధాన కార్యదర్శిగా కొడారి రాజేందర్ కు శుక్రవారం జిల్లా అధ్యక్షుడు పిఏ ప్రసాద్ అదేశాల మేరకు పట్టణ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ గోచికొండ సత్యనారాయణ నియమించారు. బిసి సంఘ బలోపేతం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ప్రతి కార్యక్రమంలో భాగస్వామ్యం అవుతానని పేర్కొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘంలో చేరికలు



ఇల్లందు, జూన్ 21, ప్రజాజ్యోతి: తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అనుబంధ ఇల్లందు బీసీ సంక్షేమ సంఘంలో శుక్రవారం స్థానిక పెన్షనర్ భవన్ లో జరిగిన సమావేశంలో చేరగా పట్టణ అధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ గోచికొండ సత్యనారాయణ వారికి కండువాలు కప్పి సాధారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోచికొండ సత్యనారాయణ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు పిఏ ప్రసాద్ ఆదేశాల మేరకు చేరికలు పూర్తి చేసినట్టు పేర్కొన్నారు. బీసీ సంక్షేమ సంఘ అభివృద్ధి కొరకు పాటు పడాలని కోరారు. అనంతరం పట్టణం ప్రధాన కార్యదర్శిగా కొడారి రాజేందర్ కు నియామక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సమావేశంలో సంఘం వైస్ ప్రెసిడెంట్ కధకట్ల భిక్షపతి, ప్రతాప్, రంజిత్, సిహెచ్. సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఎంఈఓకి వినతి పత్రం



మణుగూరు రూరల్, జూన్ 21, ప్రజాజ్యోతి: సిఐటియు మండల కమిటీ ఆధ్వర్యంలోమణుగూరు ఎంఈఓకి సమస్యలతో కూడిన వినతిపత్రం అందజేశారు , సిఐటియు జిల్లా ఉపాధ్యక్షురాలు జిలకర పద్మ మాట్లాడుతూ. రాష్ట్రంలో మధ్యాహ్నం భోజనం వర్కర్ల సమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నాయని. ఎన్నికలకు ముందు ఇచ్చినటువంటి హామీలను. తక్షణమే అమలు చేయాలని. పదివేల రూపాయలు గౌరవ వేతనం. సపరేటు గుడ్లు బిల్లులు మరియు మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరారు. ఈనెల 24వ తారీఖున జరగ బోయే కలెక్టరేట్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆమె కార్మికులు కోరారు. సిఐటి జిల్లా నాయకులు సత్ర పల్లి సాంబశివరావు. మధ్యాహ్నం భోజనం అధ్యక్ష కార్యదర్శులు, శైలజ, అరుణ, మునెమ్మ, సీతమ్మ, నాగమ్మ లక్ష్మి మరి కొంతమంది పాల్గొన్నారు.

# ఘనంగా జయశంకర్ వర్ధంతి వేడుకలు



ఇల్లందు, జూన్ 21, ప్రజాజ్యోతి: తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ వర్ధంతి వేడుకలను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జగదాంబ సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద జయశంకర్ చిత్రపటానికి మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ ఆయన మాట్లాడుతూ తెలంగాణకు ప్రొఫెసర్ జయశంకర్ సేవలు మరువలేనివని కొనియాడారు. సమైక్య రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని ఎలుగెత్తి చాటి తెలంగాణ ప్రజలను జాగృత పరిచి రాష్ట్ర సాధన కోసం జీవితాన్ని అంకితం చేసిన ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సేవలు ఎన్నటికీ మరువ లేనివన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు జేకే శ్రీనివాస్, సంద బిందు ప్రవీణ్, నాయకులు సిలివేరి సత్యనారాయణ, ఎర్రబెల్లి కృష్ణయ్య, పివీ కృష్ణారావు, అబ్దుల్ నబీ, గిన్నారపు రాజేష్, చాంద్ పాషా, ఆధూరి రవి, ఖాజా, దేరంగుల పోషం, ఘాజి, పాలడుగు రాజశేఖర్, నారాయణమ్మ, దుంపటి కృష్ణ, ఇమ్రాన్, భూక్య వీరన్న, బబ్లు, మునిగంటి శివ, మోటం శీను, నాగపురి కన్న, పండగ ప్రసాద్, బి.సత్యం, కొంటూ రవికాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లీకేజితో విద్యా భవిష్యత్తు అగమ్యగోచరం



ఇల్లందు, జూన్ 21, ప్రజాజ్యోతి: నీట్ పరీక్షల్లో జరిగిన అక్రమాలు, పేపర్ లీకేజితో విద్యా భవిష్యత్తు అగమ్యగోచరంగా మారిందని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్ ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం కాంగ్రెస్ జాతీయ జనరల్ సెక్రెటరీ కెసి వేణుగోపాల్ ఆదేశాల మేరకు దేశవ్యాప్త నిరసన కార్యక్రమంలో భాగంగా ఇల్లందు పట్టణ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని ఆరోపించారు. నిట్ పరీక్ష రాసిన వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదల్లపల్లి అనసూయ, కౌన్సిలర్లు వార రవి, కొక్కు నాగేశ్వరావు, పత్తి స్వప్న, మాజీ కౌన్సిలర్ కమల్ కోరి, నాయకులు జాఫర్, సుదర్శన్ కోరి, గాలిపల్లి స్వరూప, కమలమ్మ, హిమామ్, రాములు, వర్మ, యండి ఇబ్రహీమ్, సైదామియా, తాళ్లపల్లి ఈశ్వర్ గౌడ్, చిన్న శీను, వెంకన్న, శంకర్ చౌదరి, శివ, గణేష్, వరలక్ష్మి, నిర్మల, బాధావత్ సరోజినీ, వీరు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవం






ఇల్లందు, జూన్ 21, ప్రజాజ్యోతి: అంతర్జాతీయ యోగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం జియం కార్యాలయం, జేకే ఓసీ, కెటీసీ, వైసిఓఏ క్లబ్‌లో కార్యక్రమాలు నిర్వహించారు. జియం కార్యాలయంలో నిర్వహిం చిన యోగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏరియా జియం జాన్ ఆనంద్ పాల్గొని మాట్లాడుతూ మనిషి శారీరక, మానసిక, ఆధ్యాత్మిక కోణాల న్నింటినీ సంయోగపరచి, స్థిరమైన, సంతృప్తి కరమైన, ఆరోగ్యవంతమైన జీవితాన్ని సాధించడా నికి దోహదం చేసేది యోగ అన్నారు. యోగ సాధనలో శ్రీయ సామర్థ్యం పెరుగుతుందని, శరీర ఆకృతుని మెరుగుపరుస్తుందని, బరువు తగ్గడానికి గుండె బలోపేతం కావడానికి, ఆత్మవిశ్వాసం పెరగడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. రోజుకు కనీసం 30 నిమిషాల పాటు యోగ చేస్తే చాలావరకు జబ్బుల నుంచి దూరంగా ఉండవచ్చని తెలిపారు. అదేవిదంగా పని ఒత్తిడి నుండి ఉప శమనం పొందవచ్చన్నారు. అనంతరం వైసిఓఏ క్లబ్ లో సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్ ఆధ్వర్యం లో మహిళా క్లబ్ సభ్యులు, సేవా సభ్యులు, మహిళా ఉద్యోగులచే యోగా కార్యక్రమం నిర్వహించారు. అదేవిదంగా జేకే ఓసీ, కెటిసీలలో యోగా కార్యక్ర మాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కెటీసీ పిఓ శ్రీ శ్రీనివాస రావు, జేకే ఓసి ఏజెంట్ బొల్లం వెంకటేశ్వర్లు, యస్ఓటూ జియం మల్లారపు మల్లయ్య, మహిళా క్లబ్ సెక్రటరీ మణి మల్లయ్య, డిజియం (పర్సనల్) జివి. మోహన్ రావు, ఇతర అధికారులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## కార్మికుల ప్రాణాలకు రక్షణ చర్యలు చేపట్టాలి





మణుగూరు, జూన్ 21, ప్రజాజ్యోతి కార్మిక ఆరోగ్య శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని కార్మికులు పని చేస్తున్న పని ప్రదేశాల్లో దమ్ము ధూళి నివారణకు ఏరియా యాజమాన్యం పటిష్ఠమైన ప్రణాళికతో దీర్ఘ కాలిక చర్యలు చేపడుతన్నప్పటికీ మరిన్ని నివారణ చర్యలు చేపట్టడం వల్ల కార్మికుల ఆరోగ్యాన్ని పరిరక్షించడమే కాకుండా సంస్థ ప్రయోజనాలు కాపాడిన వారము అవుతామని ఆ దిశగా యాజమాన్యం మరింత దృష్టి సారించాలని ఏరియా టి బి జి కె యస్ నాయకులు నాగెల్లి తెలిపారు. ముఖ్యంగా ఓసి 4 నుంచి కె .సి హెచ్ పి కి లారీల ద్వారా ఫైర్ కోల్ రవాణా చేయడం దానిని బంకర్ నందు అన్ లోడింగ్ చెసే సమయంలో ఫైర్ కోల్ నుంచి విపరీతమైన దట్టమైన పొగ వ్యాప్తి చెంది పరిసరాలకు వ్యాపిస్తుందని దాని నివారణకు పటిష్ట చర్యలు చేపట్టక పోవడం బాధాకరమైన అంశం అని తెలిపారు. దట్టమైన పొగ వాయువు గాలిలో కలుస్తుందని ఆ పొగను కార్మికులు పీల్చడం వల్ల శ్వాసకోశ వ్యాధులు నిమ్ము,ఆయాసం బారిన పడి ఊపిరితిత్తుల పని తీరు దెబ్బతిని గుండెజబ్బుల బారిన పడి కార్మికుల విలువైన ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం అధికంగా ఉందని ఆయన తెలిపారు. కార్మికులు వ్యాధుల బారిన పడితే సంస్థ పురోగతి దెబ్బతినే ప్రమాదం ఉన్నందున సంస్థ ప్రయోజనాలు, కార్మిక శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని యాజమాన్యం వెంటనే నివారణ చర్యలు చేపట్టాలని తెలియ చేశారు.